# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 87 | పేజీలు: 4 | వెల: 4/- | శనివారం ● 19, అక్టోబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## యాదగిరిగుట్టలో భక్తులకు సౌకర్యాలు మెరుగు

**మంత్రి కొండా సురేఖ వెల్లడి**



హైదరాబాద్,అక్టోబర్18 (నమస్తే ఉదయం): యాదగిరిగుట్టలో భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నామని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఆలయంలో 14చోట్ల మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశామని తెలిపారు. 47 చోట్ల టాయిలెట్స్ నిర్మించినట్లు చెప్పారు. విష్ణు పుష్కరిణీ గుండాన్ని ఏర్పాటు చేశామన్నారు. చంటి బిడ్డ తల్లులకు ప్రత్యేక లాంజ్‌లు, ఎలక్ట్రిక్ వాహనాల సౌకర్యం కల్పించామని చెప్పారు.

## ముందు డ్రైనేజీ సమస్య పరిష్కరించండి



- మూసీ సుందరీకరణపై కిషన్ రెడ్డి వ్యాఖ్య

హైదరాబాద్,అక్టోబర్1(నమస్తే ఉదయం): డ్రైనేజీ సమస్య పరిష్కారం కాకుండా మూసీ సుందరీకరణ జరగదని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలోని 30 శాతం జనాభా హైదరాబాద్‌లోనే ఉందన్నారు. మూసీ సుందరీకరణను ఎవరూ వ్యతిరేకించడం లేదని స్పష్టంచేశారు. ఇప్పుడున్న మూసీకి రెండువైపులా రిటైనింగ్ వాల్‌ను నిర్మించి అభివృద్ధి చేయవచ్చని సూచించారు. 30 ఏళ్ల క్రితం నిర్మించుకున్న పేదల ఇళ్లను మిగతా.. 2లో

## రేవంత్ కుర్చీకి ఎసరు..!



- హైడ్రా, మూసీ, గ్రూప్-1 విషయాల్లో జాగ్రత్త
- కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

కరీంనగర్,అక్టోబర్18(నమస్తే ఉదయం): సిఎం రేవంత్ కుర్చీకి ఎసరు పెడుతున్నారు..హైడ్రా, మూసీ, గ్రూప్-1 విషయాల్లో జాగ్రత్త పడాలి.. అంటూ కేంద్రమంత్రి బండి మిగతా.. 2లో

## 20న వారణాసిలో ప్రధాని పర్యటన




- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

వారణాసి, అక్టోబర్18(నమస్తే ఉదయం): భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అక్టోబర్ 20న తన సొంత పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసిలో పర్యటించనున్నారు. సుమారు ఆరు గంటలపాటు కాశీలోనే బస చేయనున్నారు. ఉత్తరాదిన పెద్ద పండుగగా జరుపుకునే దీపావళి పర్వదినానికి కొద్ది రోజుల ముందే వారణాసితో సహా దేశవ్యాప్తంగా రూ.3,254.03 కోట్ల విలువైన ప్రాజెక్ట్‌లను చేపట్టనున్నారు. మిగతా.. 2లో

## ఇక లైవ్‌లో 'సుప్రీం విచారణ'

- సుప్రీం చరిత్రలో మరో కొత్త అధ్యాయం
- కేసుల విచారణ లైవ్ స్ట్రీమింగ్‌కు యత్నం
- ప్రత్యేక యాప్ ద్వారా వీక్షించేలా ఏర్పాట్లు

న్యూఢిల్లీ,అక్టోబర్18(నమస్తే ఉదయం): సుప్రీంకోర్టు చరిత్రలో మరో కొత్త అధ్యాయం మొదలు కానుంది. ఇకపై సుప్రీంలో జరిగే అన్ని కేసుల విచారణను లైవ్ స్ట్రీమింగ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందుకోసం రూపొందించిన




యాప్‌ను ప్రయోగాత్మకంగా పరీక్షించారు. ఈ క్రమంలో లోటుపాట్లను సవరించి త్వరలో అమలులోకి తీసుకురానున్నారు. ఇప్పటికే అంటే సరిగ్గా రెండేళ్ల క్రితం రాజ్యాంగ ధర్మాసనం కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం ప్రారంభమైంది. యూట్యూబ్ వేదికగా వాటిని ప్రసారం చేస్తున్నారు. ప్రత్యక్ష ప్రసారంలో తొలి విచారణ 'సేన లబ సేన' కేసుపై జరిగింది. మహారాష్ట్ర శివసేన పార్టీలో శిందే వర్గం తిరుగుబాటు, ఠాక్రే నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం కూలిపోవడం వంటి పరిణామాలపై సుప్రీంకోర్టులో అనేక పిటిషన్లు దాఖలయ్యాయి. అసలైన శివసేన తమదేనంటూ ఠాక్రే, శిందే వర్గాల మధ్య పోరు నెలకొన్న నేపథ్యంలో ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరిపింది. కేసుల విచారణలను లైవ్ స్ట్రీమింగ్ చేయడానికి అనుకూలంగా సుప్రీంకోర్టు 2018లోనే నిర్ణయం తీసుకున్నప్పటికీ.. ఆచరణలోకి రాలేదు. అయితే, భారత మాజీ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్.వి.రమణ పదవీ విరమణ రోజు.. ఆయన నేతృత్వంలోని ధర్మాసనం కార్యకలాపాలను దేశ ప్రజలంతా వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. సుప్రీంకోర్టు కార్యకలాపాలను ప్రత్యక్ష ప్రసారం చేయడం అదే తొలిసారి. ఆ తర్వాత రాజ్యాంగ ధర్మాసనం విచారణలను లైవ్ స్ట్రీమింగ్ చేయాలని రెండేళ్ల క్రితం నిర్ణయం తీసుకున్నారు.



## స్కిల్ వర్సిటీకి ఆదానీ గ్రూప్ రూ.100 కోట్ల భారీ విరాళం

- వందకోట్ల చెక్కును స్వయంగా అందించిన ఆదానీ
- హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌ను కలిసి అందచేత


హైదరాబాద్,అక్టోబర్18(నమస్తే ఉదయం): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ గ్రూప్ భారీ విరాళం ప్రకటించింది. అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ శుక్రవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి రూ.100 కోట్ల చెక్కును అందజేశారు. సీఎస్ శాంతి కుమారి, పురపాలక ముఖ్యకార్యదర్శి దానకిశోర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. యువతకు నైపుణ్యాలు నేర్పించేలా రంగారెడ్డి జిల్లాలో ముచ్చర్లలోని బేగరికంచెలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఈ వర్సిటీకి శంకుస్థాపన చేశారు. దీనికి మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రాను ఛైర్మన్‌గా నియమించారు. 17 రకాల కోర్సుల్లో యువతకు శిక్షణ ఇచ్చి ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. ఏటా లక్షమందికి శిక్షణ ఇచ్చేలా రాబోయే కాలంలో ఈ వర్సిటీని విస్తరించనున్నారు. బేగరికంచెలో సొంత భవనం పూర్తయ్యే వరకు గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా భవనంలో వర్సిటీ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. ఈ ఏడాది నుంచే ప్రవేశాలు కల్పించే ఉద్దేశంతో ఇప్పటికే దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. నవంబరు 4వ తేదీ నుంచి స్కిల్ యూనివర్సిటీలో కోర్సులు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతానికి ప్రాధాన్యం ఉన్న ఆరు కోర్సులతో మొదలు పెట్టి క్రమంగా కోర్సులను పెంచనున్నారు. ఈ వర్సిటీకి ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం దీనికోసం వందకోట్లు కేటాయించింది. ఈ క్రమంలో అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతం అదానీ నేతృత్వంలో ఓ ప్రతినిధులు బృందం శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకుంది. తెలంగాణలో స్కిల్స్ యూనివర్శిటీని ఏర్పాటు చేయడానికి తెలంగాణ ప్రభుత్వానికి రూ. 100 కోట్లను విరాళంగా ఇచ్చారు. దానికి సంబంధించిన చెక్కును అదానీ సిఎం రేవంత్ రెడ్డికి స్వయంగా అందజేశారు.

లాజిస్టిక్స్ అండ్ ఈ-కామర్స్, హెల్త్‌కేర్, స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ అండ్ లైఫ్ సైన్సెస్ అడ్మిషన్ పక్రియ పూర్తైంది. టీచింగ్ సైతం నడుస్తోంది. ఈ సందర్భాంగా తెలంగాణ సీఎం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. 'అదానీ గ్రూప్ సంస్థల ఛైర్మన్ శ్రీ గౌతమ్ అదాని గారు మర్యాదపూర్వకంగా కలిశారు. అదానీ ఫౌండేషన్ నుంచి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి రూ.100కోట్ల విరాళం చెక్కు రూపంలో అందజేశారు.' అని ముఖ్యమంత్రి ట్వీట్‌లో పేర్కొన్నారు.

## 9 వర్సిటీలకు కొత్త వీసీలు

- ఉస్మానియాకు తొలిసారి దళిత వీసీ ఎం కుమార్
- 5 నెలలు ఆలస్యంగా వీసీల నియామకం
- జేఎన్టీయూకు ఒకే వర్గం నుంచి తీవ్రపోటీ!
- తెలుగు వర్సిటీ వీసీగా నిత్యానందరావు
- ఉత్తర్వులు జారీ చేసిన గవర్నర్

హైదరాబాద్,అక్టోబర్18(నమస్తే ఉదయం): తెలంగాణలో పలు యూనివర్శిటీలకు కొత్త వైస్ చాన్సలర్స్ లను నియమిస్తూ శుక్రవారం రాష్ట్ర గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు. వీసీల నియామక దస్త్రానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలుపటంతో ప్రభు



త్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తొమ్మిది వర్సిటీల్లో ఏడు విద్యాశాఖ పరిధిలోనివి కాగా, రెండు అగ్రికల్చర్, హార్టికల్చర్ వర్సిటీలున్నాయి. అత్యంత ముఖ్యమైన ఉస్మానియా యూనివర్సిటీ వీసీగా ప్రొఫెసర్ కే కుమార్ మొగ్లారామ్‌ను నియమించారు. ఈయన ఓయూ ఇంజినీరింగ్ కాలేజీ సివిల్ ఇంజినీరింగ్ విభాగం ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

పాలమూరు యూనివర్సిటీ వీసీగా ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్, కాకతీయ వర్సిటీ వీసీగా ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి శాతవాహన వర్సిటీ వీసీగా ప్రొఫెసర్ ఉమేష్ కుమార్, తెలుగు వర్సిటీ వీసీగా ప్రొఫెసర్ వెలుదండ నిత్యానందరావు, మహాత్మాగాంధీ వర్సిటీ వీసీగా ప్రొఫెసర్ అల్తాఫ్ హుస్సేన్, తెలంగాణ వర్సిటీ వీసీగా ప్రొఫెసర్ యాదగిరిరావు, ప్రొఫెసర్ జయ శంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వీసీగా ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య, కొండా లక్ష్మణ్ బాపూజీ యూని వర్సిటీ వీసీగా ప్రొఫెసర్ రాజిరెడ్డిని నియమించినట్లు రాజ్‌భవన్ ఒక ప్రకటన మిగతా.. 2లో

## ఢిల్లీ కాంగ్రెస్‌కు ఏటీఎంలా మూసీ ప్రాజెక్టు ..!





- అపరిచితుడిలా మాట్లాడుతున్న రేవంత్
- మూసీపై రోజుకో మాటతో ప్రజల్లో గందరగోళం
- మూసీని మురికికూపంగా చేసిన ఘనత కాంగ్రెస్‌దే
- మూసీలో వరదలు వచ్చినా..నీళ్లునిలిచే ప్రసక్తే లేదు
- డబ్బు సంచులు పంపేందుకే లక్షన్నర కోట్ల బడ్జెట్
- ఆరు గ్యారెంటీలకు లేని నిధులు మూసీకెలా వస్తాయి?
- మేం 25వేల కోట్లతో మూసీ ప్రాజెక్టు సిద్ధం చేశాం
- ఇప్పుడు లక్షన్నర కోట్లు ఎవరి లాభం కోసం?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్న
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన కెటిఆర్

హైదరాబాద్,అక్టోబర్18(నమస్తే ఉదయం): మూసీ నది సుందరీకరణ ప్రాజెక్టు ఢిల్లీ కాంగ్రెస్ నేతలకు ఏటీఎంగా మారిందని బీఆర్ఎస్ మిగతా.. 2లో

## శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ దండ రాజిరెడ్డి

**డాక్టర్ రాజిరెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం**



హైదరాబాద్, అక్టోబర్ 18 (నమస్తే ఉదయం): శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉప కులపతిగా డాక్టర్ దండ రాజిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం నియామక ఉత్తర్వులను జారీ చేసింది. డాక్టర్ రాజి రెడ్డి దండ, Ph.D. విద్యాపరంగా వ్యవసాయ వాతావరణ శాస్త్రంలో, గుజరాత్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఆనంద్, గుజరాత్‌బీ M.Sc వ్యవసాయ శాస్త్రంలో, పంజాబ్రావ్ కృషి విద్యాపీఠ్, అకోలా, మహారాష్ట్రబీ B.Sc వ్యవసాయంలో, పంజాబ్రావ్ కృషి విద్యాపీఠ్, అకోలా, మహారాష్ట్రలలో పూర్తి చేశారు.
అదేవిధంగా జనవరి 2020 – మే 2022 మధ్యలో ప్రపంచ బ్యాంకు కన్సల్టెంట్ గా, ఆఫ్ఘనిస్తాన్ అగ్రోమెట్ సర్వీసెస్ ప్రాజెక్ట్ కోసం ప్రపంచ బ్యాంకు సలహాదారుగా పనిచేశారు. వ్యవసాయ నిర్వహణ సమాచార వ్యవస్థ సేవలను అభివృద్ధి చేయడంతోపాటు వాతావరణ సంబంధిత ఉత్పత్తి ప్రమాదాన్ని తగ్గించడంలో రైతులకు సహాయపడేందుకు అగ్రోమెట్ సలహా వ్యవస్థను ఏర్పాటు చేయడంలో ప్రధాన బాధ్యతలు ఉన్నాయి. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం
డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్( అక్టోబర్ 2017 – అక్టోబర్ 2019) డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్–(ANGRAU జనవరి 2014 – సెప్టెంబర్ 2014) గా పనిచేశారు. వ్యవసాయ ఆదాయాన్ని రెట్టింపు చేసే లక్ష్యంతో పరిశోధన ఫలితాలను వ్యవసాయ సమాజానికి మార్చడంలో విస్తరణ సిబ్బందిని పర్యవేక్షించడం ప్రధాన బాధ్యతలు. పరిశోధన, విస్తరణ అంతరాలను గుర్తించడానికి రాష్ట్ర, జోనల్ స్థాయి పొడిగింపు , పరిశోధన సలహా మండలి సమావేశాలను నిర్వహించడం బాధ్యత, తదనుగుణంగా విశ్వవిద్యాలయ పరిశోధన, విస్తరణ కార్యకలాపాలను వ్యవసాయ సమాజ అవసరాలను తీర్చ దానికి సవరించడం. DAATTC , KVK లను తుది వినియోగదారులకు శీఘ్ర సమాచార వ్యాప్తి కోసం టాబ్లెట్‌లు, కియోస్క్‌లు వంటి ఆధునిక ICT పరికరాలతో బలోపేతం చేసింది. ఈ ICT సాధనాలు ఫీడ్‌బ్యాక్ లూప్‌లుగా కూడ సహాయపడతాయి , శాస్త్రీయ సమాజం, రైతుల మధ్య ముందుకు, వెనుకకు కమ్యూనికేషన్‌లో సహాయపడతాయి. ఈ విస్తరణ కేంద్రాల పనితీరులో సృష్టించ బడిన ఆవిష్కరణ రాష్ట్ర లైన్ విభాగాల మధ్య మెరుగైన మిగతా.. 2లో

## ఆలయాలపై దాడులు జరుగుతున్నా చర్యలేవీ..?

- కాంగ్రెస్ సర్కార్ తీరుపై మండిపడ్డ ఈటెల



హైదరాబాద్,అక్టోబర్18(నమస్తే ఉదయం): గత నెల రోజులలో.. తెలంగాణాలో 6 హిందూ దేవాలయాలపై దాడులు జరగడంపై నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలని మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ అన్నారు. ఇంతకన్నా దారుణం ఉంటుందా అని అన్నారు. దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం సిగ్గుచేటన్నారు. సికింద్రాబాద్ లో ముత్యాలమ్మ అమ్మవారి విగ్రాహాన్ని ధ్వంసం చేసిన వాడు, చావు దెబ్బలు తిని అరెస్ట్ అయిన తరువాత కూడా ఏమి మారకుండా హాస్పిటల్ లో నుండి సోషల్ మీడియాలో విద్వేష పూరిత పోస్టులు పెట్టగలిగిండు అంటే.. ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా ఉందొ అర్థం అవుతుందని అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ సర్కార్ పై ఈటెల రాజేందర్ విమర్శలు గుప్పించారు. ప్రజల దృష్టిలో.. హిందూ సమాజానికి ఈ ప్రభుత్వం రక్షణ ఇవ్వగలదనే నమ్మకం కోల్పోయిందని అన్నారు. ఈ మతోన్మాద దాడులకు, ప్రభుత్వ చేతగానితనానికి నిరసనగా ప్రజలు సికింద్రాబాద్ బంద్ కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈటెల ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తోణం ఆలయ విధ్వంసలకులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

## గ్రూప్-1 హైకోర్టులో అప్పీళ్లు డిస్మిస్

- మెయిన్స్‌కు లెన్‌క్లియర్
- యధాతథంగా గ్రూప్-1 మెయిన్స్ ఎగ్జామ్
- సింగిల్ బెంచ్ తీర్పును సమర్ధించిన డివిజన్ బెంచ్
- వాయిదా కోరుతూ వేసిన పిటిషన్ల డిస్మిస్
- సుప్రీంను ఆశ్రయించిన పలువురు అభ్యర్థులు

హైదరాబాద్, అక్టోబర్ 18 (నమస్తే ఉదయం): గ్రూప్–1 మెయిన్స్ పరీక్ష వాయిదాకు హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం కూడా నిరాకరించింది. సింగిల్ జడ్జి తీర్పు ను సమర్థించింది. జోక్యం చేసుకోవడానికి అప్పీళ్లలో ఎలాంటి మెరిట్స్ లేవని వ్యాఖ్యానించింది. పిటిషన్ వేసిన అభ్యర్థుల తీరును తప్పుబట్టింది.



ఫిబ్రవరిలో రీ నోటిఫికేషన్ ఇస్తే ఆగస్టులో సవాల్ చేస్తారా?.. ప్రిలిమ్స్ కూడా రాసి, ఫలితాలు విడుదల చేసిన తర్వాత న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తారా? అని ప్రశ్నించింది. 'ఎనిమిది మంది అప్పీలెంట్లలో ఇద్దరు మాత్రమే 'కీ'పై అభ్యంతరాలు వ్యక్తం చేశారు. 15 ప్రశ్నలకు అభ్యంతరాలు తెలుపగా, నిపుణుల మిగతా.. 2లో

# మూసీపై సీఎం రేవంత్ వ్యాఖ్యలు అర్థరహితం

**చర్చకు తాము సిద్ధంగా ఉన్నామన్న హరీష్ రావు**

**మల్లన్నసాగర్ బాధితులకు మంచి ప్యాకేజీ ఇచ్చామని వెల్లడి**

హైదరాబాద్,అక్టోబర్18 (నమస్తే ఉదయం): మూసీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. సీఎం రేవంత్ సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం మాజీ మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 'రేవంత్ రెడ్డి సవాలుకు సిద్ధం. రేపు రమ్మంటావా.. ఎల్లుండి రమ్మంటావా. సెక్యూరిటీ లేకుండా వస్తా అన్నావ్. పోదాం పదా. డేట్, టైం మీరే చెప్పండి, కారు డ్రైవింగ్ చేసుకుంటూ ఇద్దరమే పోదాం. లేదంటే రేపు ఉదయం 9 గంటలకు నేను సిద్ధం. ముందు మూసీ నిర్వాసితుల వద్దకు, ఆ తర్వాత ఆర్అండ్ఆర్ కాలని, మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ కట్ట మీదకు పోదాం అక్కడే కూర్చొని మాట్లాడుదాం' అంటూ మాజీ మంత్రి సవాల్ విసిరారు. 2013 చట్టానికి మించిన ప్రయోజనాలు మల్లన్న సాగర్ ప్రజలకు ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీ అని చెప్పుకొచ్చారు. పేదల ఇళ్ళను కూల్చటాన్ని మాత్రమే బీఆర్ఎస్ వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి సీఎం మాటలతో అబద్ధం కూడా ఆశ్చర్యపోయిందన్నారు. ప్రజల దృష్టిని మరల్చడం కోసమే సీఎం రేవంత్ మూసీ అంశాన్ని తీసుకొచ్చా రన్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చటంలో కాంగ్రెస్ చతికిలపడిందని విమర్శించారు. నదీ జలాల శుద్ధితో మూసీ నది పునర్జీవ ప్రక్రియ మొదలు పెట్టాలన్నారు. మొదట మూసీ నదిలో వ్యర్థాలు వచ్చి చేరకుండా అడ్డుకోవాలని సూచించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి స్థాయిని దిగజార్చారని మండిపడ్డారు. మూసీలో గోదావరి నీళ్ళను కలపటానికి డీపీఆర్ కూడా సిద్ధమైందని తెలిపారు. గుజరాత్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా రాలేదన్నారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి కీలక కామెంట్స్ చేశారు. తెలంగాణ భవిష్యత్‌ను నిర్దేశిరచే ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టిందన్నారు. 33 బృందాలు మూసీ పరివాహకంపై అధ్యయనం చేశాయని సీఎం తెలిపారు. మూసీ



పరివాహకంలో నివసిస్తున్న వారు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని.. అలాంటి వారికి మెరుగైన జీవితం అందిందచాలని భావిస్తున్నామన్నారు. విషవలయం లో పేదలు ఉండాలనేది కొందరి ఆలోచన అంటూ విపక్షాలపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు సీఎం రేవంత్. భూగరిష్ట పరిమితి చట్టాన్ని వ్యతిరేకించిన వర్గం కూడా దేశంలో ఉండేదన్నారు. పేదలు ఎప్పుడూ పేదలుగానే ఉండాలని దొరలు, భూస్వాములు భావిస్తారన్నారు. కొందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు రాష్ట్రాన్ని దోచుకున్నారని సీఎం ఆరోపించారు. తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదని.. మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమం అని చెప్పారాయన. కొందరి మెదడులో మూసీలో ఉన్న మురికి కంటే.. ఎక్కువ విషం నింపుకున్నారంటూ విపక్ష నేతలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విషపూరిత ఆలోచనలతోనే మూసీ ప్రాజెక్ట్‌పై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఇదే సమయంలో ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ, కిష్టాపూర్ ఎక్కడికైనా.. సెక్యూరిటీ లేకుండా తానువ స్తానని అన్నారు. విపక్ష నేతలు కూడా రావాలని సవాల్ విసిరారు. అక్కడ రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిద్దామన్నారు. '

# 20న వారణాసిలో ప్రధాని పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

రూ.380.13 కోట్లతో 15 ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, రూ.2,874.17 కోట్లతో రెండు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. వారణాసి పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ సిగ్రా స్పోర్ట్స్ స్టేడియంలో బహిరంగ సభలో కూడా ప్రసంగిస్తారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచే దేశంలోని 6 విమానాశ్రయాలను అభివృద్ధి చేసే ప్రాజెక్టులను ప్రారంభిస్తారు.

బాగ్‌డోగ్రా (బెంగాల్), దర్భంగా (బీహార్), ఆగ్రా (యూపీ) విమానాశ్రయాల్లో కొత్త సివిల్ ఎన్‌క్లేవ్‌ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. వాటి అంచనా వ్యయం రూ.3,041 కోట్లు.

ఇది కాకుండా, రేవా ఎయిర్‌పోర్ట్‌లో కొత్త టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణం, మా మహామాయ ఎయిర్‌పోర్ట్ అంబికాపూర్‌లో కొత్త టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణం, సర్సావా ఎయిర్‌పోర్ట్‌లో సివిల్ ఎన్‌క్లేవ్ నిర్మాణ ప్రాజెక్టులను ఆయన వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారు. వీటి కోసం రూ.255.18 కోట్లు ఖర్చు చేయనున్నారు.

# రేవంత్ కుర్చీకి ఎసరు..!

(మొదటి పేజీ తరువాయి)

సంజయ్ సచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను పదవి నుంచి దింపేందుకు కాంగ్రెస్‌లోని కొందరు మంత్రులు ప్రయత్నిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సీఎం పీఠం నుంచి దించాలని కాంగ్రెస్ మంత్రులు చూస్తున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. గోతికాడ నక్కలా రేవంత్‌ను దింపేయాలని కుట్ర చేస్తున్నారని అన్నారు.

హైడ్రా, మూసీ, గ్రూప్-1 విషయంలో జాగ్రత్త పడకపోతే.. రేవంత్ రెడ్డికు చిక్కులు తప్పవని బండి సంజయ్ అన్నారు. జనంలో రేవంత్‌కు వ్యతిరేకత రావాలని కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులే చూస్తున్నారని అన్నారు. గ్రూప్-1 అభ్యర్థుల మీద దాడులు చేయడం దారుణమని చెప్పారు. గ్రూప్-1 అభ్యర్థులు చేసిన తప్పేంటీ అని ప్రశ్నించారు. ప్రభుత్వం దుర్మార్గంగా, రాక్షసంగా వ్యవహారిస్తోందని బండి సంజయ్ ధ్వజమెత్తారు. విద్యార్థులను విచక్షణ రహితంగా కొట్టడం దారుణమని అన్నారు. ప్రభుత్వానిది చిల్లర నిర్ణయమని.. పేదల పొట్ట కొడుతారా అని బండి సంజయ్ మండిపడ్డారు. గ్రూప్-1 పరీక్ష రీ షెడ్యూల్ చేయాలని కోరారు. విద్యార్థుల బతుకులను నాశనం చేస్తారా అని నిలదీశారు. 'రాత్రంతా లాటీ చేస్తారా, మీకు కేసీఆర్‌కు తేడా ఏంటీ' అని బండి సంజయ్ ప్రశ్నించారు. 15 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి..60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామంటారా.. ఇంతకంటే సిగ్గు ఉంటుందా.. కేసీఆర్ దారిలోనే మీరూ వెళ్తారా.. కేసీఆర్, రేవంత్ రెడ్డి దొందూ దొందే..మాజీ మంత్రి కేటీఆర్‌కు కొంచెమన్నా సిగ్గుందా.. గ్రూప్-1 ఉద్యోగులకు బ్రాండ్ అంబాసిడర్ లాగా ఫోజ్ ఇస్తున్నావా. 30 లక్షల నిరుద్యోగుల ఉసురు కేసీఆర్‌కే తగులుతుంది. కేసీఆర్, కేటీఆర్‌లను ఎవరూ నమ్మరు. నేనూ అశోక్ నగర్‌కు వెళ్తా. నిరుద్యోగుల కంటే నాకు కేంద్ర మంత్రి పదవి ఎక్కువ కాదు' అని బండి సంజయ్ అన్నారు.

# ముందు డ్రైనేజీ సమస్య పరిష్కరించండి

(మొదటి పేజీ తరువాయి)

కూల్చవద్దని మాత్రమే డిమాండ్ చేస్తున్నామని చెప్పారు.

ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీ నగర్ డివిజన్ ఆంధ్రాకేఫ్ ఎక్స్ రోడ్‌లో స్థానిక ఎమ్మెల్యే గోపాల్‌తో కలిపి సేవరేజ్ లైన్‌ను కిషన్ రెడ్డి ప్రారంభించారు. 'మూసీ సుందరీకరణ పనులు చేయండి.. మూసీ పక్కన ముఖ్యమంత్రి ఇల్లు కట్టండి' మాకేమీ అభ్యంతరం లేదని ఎద్దేవా చేశారు. కష్టపడి నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేసి డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తాం.. రూ.25వేలు ఇస్తాం.. ఖాళీ చేయమనడం న్యాయం కాదని హితవు పలికారు. స్థానిక ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా మూసీ సుందరీకరణ పనులు చేయవచ్చని సూచించారు.

# శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ దండ రాజిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

సమన్వయాన్ని మెరుగుపరిచింది. తుది వినియోగ దారులకు సమాచార ప్రవాహంలో సహాయపడింది.

డాక్టర్ దండ రాజిరెడ్డి,

డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ పదవిలో సెప్టెంబర్ 2014 - సెప్టెంబర్ 2017 ఉన్నారు.

డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్-PJTASU అక్టోబర్ 2017 - అక్టోబర్ 2019

వ్యవసాయ కమ్యూనిటీ అవసరాలను తీర్చే లక్ష్యంతో విశ్వవిద్యాలయం యొక్క పరిశోధన కార్యకలాపాల యొక్క మొత్తం పర్యవేక్షణ ప్రధాన బాధ్యతలను కలిగి ఉంటుంది. ఇన్నోవేషన్ రీసెర్చ్ స్ట్రాటజీలను డెవలప్ చేయడంలో ఇన్‌స్ట్రుమెంటల్ ప్రధానంగా సిస్టమ్స్ మోడ్‌లో పని చేస్తుంది, వాతావరణ ప్రమాదం, నేల సంతానోత్పత్తిని నిర్వహించడానికి , మార్కెట్ నేతృత్వంలోని అభివృద్ధి అవకాశాలను గుర్తించడానికి వ్యూహాలను రూపొందించింది. కార్యాలయాల కోసం మెరుగైన మౌలిక సదుపాయాల సౌకర్యాలు, అధునాతన పరికరాలతో అత్యాధునిక మట్టి ప్రయోగశాలలను రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

వివిధ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు, ICAR నుండి దాదాపు 10-12 కోట్ల రూపాయలను బాహ్య నిధుల నుండి సేకరించడం ద్వారా విత్తన నిల్వ నిర్మాణాలను రూపొందించడానికి నిధులను సమీకరించింది. నాయకత్వం, సమన్వయంతో కూడిన పెంపకం కార్యకలాపాలను అందించారు. డాక్టర్ రాజిరెడ్డి అనేక మెరుగైన సాగులను అభివృద్ధి చేయడంలో పెంపకం దారులను ప్రోత్సహించారు. జాతీయ, అంతర్జాతీయంగా భాగస్వాములతో విస్తృతమైన అంతర్జాతీయ సహకారాన్ని అభివృద్ధి చేశారు. ఆయన హయాంలో తెలంగాణ సోనాతో సహా 13 రకాల వివిధ పంటలు విడుదల చేయబడ్డాయి, ప్రాచుర్యం పొందాయి.

డైరెక్టర్, అగ్రో క్లైమేట్ రీసెర్చ్ సెంటర్, అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ మే 2012- డిసెంబర్ 2013

ప్రిన్సిపల్ సైంటిస్ట్ & హెడ్, ఆగ్రోమెట్-సెల్, అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ జనవరి 2004 - ఏప్రిల్ 2012

సీనియర్ సైంటిస్ట్ (అగ్రోనమీ), అగ్రోమెట్ సెల్,



అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ జూన్ 1998- డిసెంబర్ 2004

సీనియర్ సైంటిస్ట్ (అగ్రోనమీ), RARS, లామ్, గుంటూరు జనవరి 1996 - మే 1998

శాస్త్రవేత్త (వ్యవసాయ శాస్త్రం). అగ్రోమెట్ సెల్, వ్యవసాయ పరిశోధనా సంస్థ జూన్ 1992 - జనవరి 1996 గా వివిధ హెూదాల్లో పనిచేశారు. జర్నల్ రివ్యూయర్: జర్నల్ ఆఫ్ ఆగ్రో మెటియోరాలజీ, జర్నల్ ఆఫ్ రీసెర్చ్ ANGRAU, ఆంధ్రా అగ్రికల్చరల్ జర్నల్, అగ్రికల్చరల్ వాటర్ మేనేజ్‌మెంట్

**అవార్డులు - గౌరవాలు**

యూనివర్సిటీ స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించినందుకు జవహర్‌లాల్ నెహ్రూ మెమోరియల్ ఫండ్ అవార్డు

M. Sc (Ag).

%ఫార్మర్స్ వెల్ఫేర్ ట్రస్ట్, హైదరాబాద్ ద్వారా 2003లో జన్నా రెడ్డి వెంకట్ రెడ్డి స్మారక బహుమతి

ANGR అగ్రిల్ ద్వారా 2001లో మెరిటోరియస్ రీసెర్చ్ సైంటిస్ట్ అవార్డు. విశ్వవిద్యాలయం

యూనివర్శిటీ ఆఫ్ సదరన్ క్వీన్స్‌లాండ్, ఆస్ట్రేలియా ద్వారా 2011లో భారతదేశం మరియు ఆస్ట్రేలియా పరిశోధనా సంస్థల మధ్య శాస్త్రీయ మరియు సాంకేతిక సంబంధాలకు అంతర్జాతీయ గుర్తింపు. వివిధ జాతీయ, అంతర్జాతీయ వర్క్‌షాప్‌లలో మూడు ఉత్తమ ప్రదర్శన అవార్డులు, ఒక ఉత్తమ పోస్టర్ అవార్డును అందుకుంది.

విజిటింగ్ సైంటిస్ట్, IFDC, మస్కిల్ షోల్స్, అలబామా, USA. IRI,ఎర్త్ ఇన్‌స్టిట్యూట్, కొలంబియా యూనివర్శిటీ, న్యూయార్క్, USA ద్వారా 2012లో అద్భుతమైన పరిశోధన, ప్రదర్శన పని , ఘనమైన నాయకత్వానికి అంతర్జాతీయ గుర్తింపు లభించింది.

# 9 వర్సిటీలకు కొత్త వీసీలు

(మొదటి పేజీ తరువాయి)

విడుదల చేసింది. మహాత్మాగాంధీ వర్సిటీకి అల్తాఫ్ హుస్సేన్ రెండోసారి వీసీగా నియమితులయ్యారు. ఈయన 2016 నుంచి 2019 వరకు ఇదే వర్సిటీకి వీసీగా పనిచేశారు. మిగతా వారంతా కొత్తవారే.

**వందేళ్ల తర్వాత ఉస్మానియాకు దళిత వీసీ**

యూనివర్సిటీ వీసీల నియామకంలో రాష్ట్ర ప్రభుత్వం సామాజిక సమీకరణాలను అమలు చేస్తోంది. అన్ని కులాలకు ప్రాధాన్యమిచ్చేలా జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇటీవల రెండు యూనివర్సిటీలకు నూతన వీసీలను ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. మహిళా యూనివర్సిటీకు ఎస్టీ, బాసర ట్రిపుల్ ఐటీకి ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తులను వీసీలుగా నియమించింది. తాజాగా నియమించిన 9 మంది వీసీల్లో నలుగురు ఓసీ సామాజిక వర్గానికి చెందినవారు కాగా, ఒకరు ఎస్సీ, బీసీలు ముగ్గురు, ఒకరు మైనార్టీ వర్గానికి చెందిన వారు ఉన్నారు. అయితే వందేళ్ల చరిత్ర ఉన్న ఉస్మానియా యూనివర్సిటీకు మొదటిసారి దళిత సామాజికవర్గం వ్యక్తిని వీసీగా నియమించారు.

**మూడు వర్సిటీలు పెండింగ్**

విద్యాశాఖ పరిధిలో మొత్తం 12 యూనివర్సిటీలుండగా తొమ్మిదింటికి మాత్రమే వీసీలను నియమించారు. ఇంకా జేఎన్టీయూహెచ్, అంబేద్కర్ ఓపెన్, ఫైన్ఆర్ట్స్ వర్సిటీలకు వీసీలను నియమించాల్సి ఉంది. జేఎన్టీయూ వీసీ నియామకంలో సామాజిక సమీకరణాలు పొసగడం లేదని తెలుస్తోంది. జేఎన్టీయూకు వీసీగా సెర్చ్ కమిటీ సిఫార్సు చేసిన ముగ్గురి పేర్లు ఓసీ సామాజిక వర్గానికి చెందినవే ఉన్నాయని సమాచారం. అందులో తాజా మాజీ వీసీ పేరు కూడా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అదేవిధంగా అంబేద్కర్ ఓపెన్, ఫైన్ఆర్ట్స్ వర్సిటీల సెర్చ్ కమిటీల సమావేశాలు ఇంత వరకూ జరగలేదు. పలుమార్లు సమావేశాల తేదీలు ఖరారై వాయిదా పడ్డాయి. త్వరలోనే ఈ వర్సిటీలకు సైతం ప్రభుత్వం వీసీలను నియమించనుంది.

**ఐదు నెలలు ఆలస్యంగా..**

రాష్ట్రంలోని వర్సిటీలకు గత ఐదు నెలలుగా రెగ్యులర్ వీసీలు లేరు. ఇన్‌చార్జి వీసీలతోనే నెట్టుకొస్తున్నారు. ఈ ఏడాది మే 21తో వీసీల పదవీ కాలం ముగిసింది. ఐదు నెలలు ఆలస్యంగా ప్రభుత్వం నూతన వీసీలను నియమించింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదు నెలల పాటు పది మంది ఐఏఎస్ అధికారులనే వర్సిటీల ఇన్‌చార్జి వీసీలుగా కొనసాగించారు.

తొలుత జూన్ 15 వరకు ఇన్‌చార్జి వీసీలకు బాధ్యతలు అప్పగించారు. అప్పటికి కొత్త వీసీల నియామక ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో తదుపరి ఉత్తర్వులొచ్చే వరకు ఇన్‌చార్జి వీసీలు కొనసాగుతారని ప్రభుత్వం అప్పట్లో ఉత్తర్వులిచ్చింది. అప్పటి నుంచి వీరే కొనసాగుతున్నారు. కాగా, నూతన వీసీల నియామకానికి ఈ ఏడాది జనవరి 27న ప్రభుత్వం నోటిఫికేషన్‌ను జారీచేయగా, మొత్తంగా 312 మంది ప్రొఫెసర్లు వీసీ పోస్టు కోసం దరఖాస్తు చేసుకొన్నారు. వారి నుంచి మొత్తం 1,382 దరఖాస్తులొచ్చాయి.

ఈ నెలలోనే సెర్చ్ కమిటీ సమావేశాలను నిర్వహించి ముగ్గురి పేర్లతో కూడిన జాబితాను గవర్నర్‌కు పంపించారు. శుక్రవారం గవర్నర్ వీరి నియమాకానికి ఆమోదం తెలిపారు.

# ఢిల్లీ కాంగ్రెస్‌కు ఏటీఎంలా మూసీ ప్రాజెక్టు ..!

(మొదటి పేజీ తరువాయి)

వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు విమర్శించారు. ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు డబ్బు మూటలు పంపేందుకే సీఎం రేవంత్‌రెడ్డి ఈ ప్రాజెక్టు చేపడుతున్నారని ఆరోపించారు. అది మూసీ బ్యూటి ఫికేషన్ కాదని, కాంగ్రెస్ నాయకుల లూటిఫి కేషన్ అని నిప్పులు చెరిగారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డి గురువారం తెలిపిన వివరాలకు కౌంటర్‌గా శుక్ర వారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయడానికి నిధులు లేవని చెప్తున్న రేవంత్.. మూసీ సుందరీకరణకు లక్షన్నర కోట్లు ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్నించారు. ఎవరి లాభం కోసం ఈ ప్రాజెక్టు చేపడుతున్నారో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పా లని డిమాండ్ చేశారు.

**డిజైన్లు మళ్లీ ఎందుకు?**

బీఆర్ఎస్ పాలనలోనే మూసీ డిజైన్లు తయారు చేశారని, ఇప్పుడు మెగహార్ట్ సంస్థ కు రూ.142 కోట్లు ఇచ్చి మళ్లీ డిజైన్లు ఎం దుకు తయారు చేయిస్తున్నారని కేటీఆర్ నిలదీశారు. 'ఆయన (రేవంత్)కు వడ్డించిన విస్తరిలా అంతా సిద్ధం చేసి పెట్టాం. మా హయాంలోనే మూసీకి సంబంధించిన అన్ని పనులు ప్రారంభించాం. ప్రభుత్వం కొత్తగా చేపట్టాల్సినవి ఏమీ లేవు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మూసీ పరీవాహక ప్రాంతంలో ఇప్పటివరకు ఎలాంటి సర్వే జరగలేదు. జేసీబీలతో, రోజువారీ కూలీలతో ఇళ్లు కూల్చడం తప్ప ఏమీ లేదు. ప్రాజెక్టు అంచనాలు రూ.50 వేల కోట్ల నుంచి రూ.లక్షన్నర కోట్లు వరకు పెంచారు. అన్నీ అబద్ధాలు, అర్థ సత్యాలే. రోజుకో మాట మాట్లాడుతూ తప్పులు కప్పిపుచ్చు కునేందుకు సీఎం నాటకాలాడుతున్నారు.

నోట్ల రద్దు ఎందుకు చేశారో విపక్షాలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక నాడు ప్రధాని మోదీ రోజుకో తీరుగా మాట్లాడారు. ఆయన బాటలోనే నేటి తెలంగాణ పాలకులు నడుస్తున్నారు. 1908లో అతిపెద్ద వరద ముప్పు వచ్చి 15 వేల మంది చనిపోవటంతో నాటి నిజాం పాలకుడు ప్రముఖ ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య సలహా కోరగా నగరానికి రక్షణ కవచంలా ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ నిర్మించాలని ఆయన సూచించారు.

ఆ తరువాత మూసీ విషయంలో ఏ ప్రభుత్వం కూడా అంత గొప్పగా పనిచేయలేదు. మూసీ నది మురికి కూపంగా మారడానికి గత కాంగ్రెస్, టీడీపీ పాలకులే కారకులు. అందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కారణమని సీఎం రేవంత్ పేర్కొనడం ఆయన అజ్ఞానానికి ఇంతకన్న నిదర్శనం మరొకటి లేదు. తప్పులు చేసి దొరికిపోవడంలో ఆయనకు మించినోడు లేడు.

మూసీ విషయంలో అనాలోచిత, అసంబద్ధ నిర్ణయాలు తీసుకుంటున్నారు. మూసీ సుందరీకరణకు రూ.లక్షన్న కోట్లు ఖర్చు చేస్తామని గోపన్‌పల్లి సభలో చెప్పారు. గజినీ మాదిరిగా మాట మార్చడం వెనక ఆంతర్యమేంటి? ఒక వైపు మూసీ సుందరీకరణ అంటూ.. మరోవైపు వికారాబాద్ అడవుల్లో ఆ నదికి ఉరి వేసేలా రాడార్ ప్రాజెక్టు నిర్మిస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలో కేంద్రం పలుమార్లు ఈ ప్రాజెక్టు చేపట్టాలని కోరినా మేము తిరస్కరించాం' అని కేటీఆర్ అన్నారు.

**మా ప్రణాళిక రూ.25 వేల కోట్లతోనే..**

తాము అధికారంలో ఉన్నప్పుడు మూసీ నదిపై 15 వంతెనలు, చెక్ డ్యామ్‌లు నిర్మించి పర్యాటకాన్ని కూడా అభివృద్ధి చేయాలని ప్రణాళిక తయారుచేశామని, అందుకు మొత్తం రూ.25 వేల కోట్లు ఖర్చు అవుతుందని అంచనాలు వేసి కొన్ని పనులు కూడా ప్రారంభించినట్లు కేటీఆర్ తెలిపారు. 100 శాతం మురుగునీటి శుద్ధికి రూ.3,860 కోట్లతో 31 ఎస్టీపీల నిర్మాణం ప్రారంభించామని, అందులో రెండు పూర్తిచేసి ప్రారంభించామని చెప్పారు. మిగతావి తమ ప్రభుత్వ హయాంలోనే 90 శాతం పూర్తిగా కాగా ప్రస్తుతం ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.

మూసీపై పడమర నుంచి తూర్పువరకు ఎక్స్‌ప్రెస్ వే కోసం రూ.10 వేల కోట్లు, 15 బ్రిడ్జిల కోసం రూ.500 కోట్లు, గండిపేట నీళ్లకు గోదావరి నీళ్లు కలిపేందుకు రూ.




1100 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ వంతెనల కోసం ప్రపంచ స్థాయి 9 కంపెనీలతో డిజైన్‌లు కూడా వేయించినట్లు వివరించారు. నాగోల్ నుంచి 5 కిలోమీటర్లు మూసీకి ఇరువైపులా రోడ్లు, పార్కులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

పేదలకు నష్ట పరిహారం, ఇళ్లు కోల్పోయిన వారికి ఇళ్ల నిర్మాణానికి.. ఇలా అంతా కలిపి రూ.25 వేలు కోట్లు అవసరమవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు. మరిప్పుడు ఈ ప్రాజెక్టుకు రూ.1.5 లక్షల కోట్లు ఎందుకు అని నిలదీశారు. రివర్ బెడ్‌లో 11 వేల నిర్మాణాలు ఉండగా, వాటిని తొలగిస్తే లక్షల మంది నిరాశ్రయులు అవుతారని కేసీఆర్‌కు చెప్పడంతో ఇళ్లు కూల్చే పనులు వద్దని ఆయన చెప్పారని, దాంతో నాడు పేదల జోలికి వెళ్లలేదని చెప్పారు.

**పేదలను నిరాశ్రయులను చేస్తే పోరు తప్పదు**

నగరంలో మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇళ్లు కూల్చివేస్తే సహించేదిలేదని కేటీఆర్ హెచ్చరించారు. బాధితులకు అండగా ఉంటామని తేల్చి చెప్పారు. హైడ్రా పేరుతో వందలా ది ఇళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం నేలమట్టం చేస్తుం టే బీజేపీ నాయకులు, కేంద్ర మంత్రులు మౌనంగా ఉన్నారని ఆరోపించారు. ఈ రెండు పార్టీలు ఒకటై ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని మండిప డ్డారు. బాధితుల పక్షాన బీఆర్ఎస్ అలుపెరగని పోరాటం చేస్తుందని, పేదల నివాసాల వద్ద వెళ్లవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# గ్రూప్-1 హైకోర్టులో అప్పీళ్లు డిస్మిస్

(మొదటి పేజీ తరువాయి)

కమిటీ వాటిని పరిశీలించింది.

ఇలా 6,147 అభ్యంతరాలను పరిశీలించిన తర్వాతే తుది కీ విడుదల చేసిం ది. ఏ ప్రశ్న సరైందో.. కాదో.. న్యాయస్థానాలు తేల్చలేవు. నిపుణుల కమిటీనే నిర్ణ యం తీసుకోవాలి. నోటిఫికేషన్లోనే ప్రిలి మ్స్, మెయిన్స్ పరీక్షలు ఎప్పుడు నిర్వహిస్తారో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) చెప్పింది. అక్టోబర్‌లో మెయిన్స్ అని తెలిసినా పిటిషనర్లు ఆలస్యంగా కోర్టును ఆశ్రయించారు.

ఇప్పటికే రెండేళ్ల క్రితం నుంచి రెండుసార్లు ప్రిలి మ్స్ రద్దైంది. ఇటీవల జరిగింది మూడో ది. ఇప్పుడు మెయిన్స్ కూడా వాయిదా వేస్తే అభ్యర్థుల్లో తీవ్ర నైరాశ్యం నెలకొంటుంది. ఇక గ్రూప్ ఓ ప్రహసనంలా మారుతుంది. మెయిన్స్‌కు అర్హత సాధించిన 31,383లో 90 శాతం మంది హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకున్నారు. అధికారులు కూడా సెంటర్లలో ఏర్పాట్లన్నీ చేశారు.

మరో రెండు రోజుల్లో పరీక్ష అనగా.. ఇప్పుడు వాయిదా వేయడం సరికాదు. సింగిల్ జడ్జి అన్ని అంశాలు పరిశీలించిన తర్వాతే తీర్పునిచ్చారు. ఈ నేపథ్యంలో అప్పీళ్లను కొట్టివేస్తున్నాం' అని న్యాయమూర్తులు జస్టిస్ అభినంద్‌కుమార్ షావిలి, జస్టిస్ లక్ష్మీనారాయణ అలిశెట్టి ద్విసభ్య ధర్మాసనం శుక్రవారం తీర్పు వెలువరించింది.

ప్రిలిమినరీ 'కీ'లో తప్పులను, ఎస్టీ రిజర్వేషన్ల పెంపును, రీ నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ దామోదర్ రెడ్డితో పాటు మరికొందరు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన సింగిల్ జడ్జి.. టీఎస్‌పీఎస్సీ వాదనలతో సంతృప్తి వ్యక్తంచేస్తూ, పిటిషన్లను కొట్టివేశారు. సాంకేతిక అంశాలను నిపుణుల కమిటీలకే వదిలేయాలని కోర్టుల జోక్యం కూడదని తీర్పునిచ్చారు.

ఈ తీర్పును సవాల్ చేస్తూ దామోదర్‌రెడ్డితో పాటు ఏడుగురు అప్పీళ్లు దాఖలు చేశారు. ఈ అప్పీళ్లపై జస్టిస్ అభినంద్‌కుమార్ షావిలి ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టి ంది. పిటిషనర్ల తరఫున న్యాయవాదులు శివ, సుధీర్ వాదనలు వినిపిస్తూ.. 'రీ నోటిఫికేషన్ ఇచ్చేందుకు కమిషన్‌కు అధికారం లేదు. ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాలి. 2022లో ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేసి 2024లో మళ్లీ ఇవ్వడం కారణంగా రెండేళ్లలో అర్హులు పెరిగారు. దరఖాస్తుల గడువు ఎట్టి పరిస్థితుల్లోనూ పెంచం అని చెప్పిన కమిషన్ రెండు రోజులు పెంచింది. దీంతో దాదాపు 20 వేల దరఖాస్తులు పెరిగాయి. ఎస్టీ రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచారు. తొలి నోటిఫికేషన్ నాటికి ఈ రిజర్వేషన్లు 6 శాతమే.

ఇది ఎస్టీలకు లబ్ధిచేకూర్చినా.. మిగతావారు పోస్టులు కోల్పోయే అవకాశం ఉంది. అప్పీలెంట్లు ప్రిలిమ్స్ ప్రాథమిక కీ లోని 15 ప్రశ్నలపై అభ్యంతరాలు తెలిపారు. అయినా వాటిని నిపుణుల కమిటీ పరిగణనలోకి తీసుకోలేదు. 6 ప్రశ్నలు (41, 66, 79, 112, 114, 119) పూర్తిగా తప్పుల తడకగా ఉన్నాయి. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని మెయిన్స్ వాయిదా వేయాలి. స్వతంత్ర నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి కీ రూపొందించాలి' అని కోరారు.

**ఇలానే ప్రశ్నలు అడగాలని కోరలేదు...**

టీఎస్‌పీఎస్సీ తరపు న్యాయవాది వాదిస్తూ.. 'ఎనిమిది మందిలో ఇద్దరు మెయిన్స్‌కు అర్హత సాధించారు. కీ పై ఒక్కరు మాత్రమే అభ్యంతరం తెలిపారు. అతను కూడా సరైన సమాధానమే ఇచ్చారు. ప్రశ్నలు ఎలా అడగాలి అనేది నియామక సంస్థ పరిధిలోని అంశం. రాజ్యాంగ బద్ధమైన సంస్థను ఇలానే ప్రశ్నలు అడగాలని ఎవరూ కోరలేరు.

కీ కూడా ఇలానే ఉండాలని నిర్ణయించలేరు. 6,175 అభ్యంతరాలను స్వీకరించాం. ఉన్నత స్థాయి నిపుణుల కమిటీ నిర్ణయం మేరకే 2 ప్రశ్నలు తొలగించాం. మెయిన్స్‌కు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. 90 శాతం మంది హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారు. సాంకేతిక కారణాలతో దరఖాస్తులకు 2 రోజులు సమయం ఇచ్చాం. అప్పీళ్లలో మెరిట్ లేదు.. కొట్టివేయాలి' అని విజ్ఞప్తి చేశారు.

**రీనోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ ప్రిలిమ్స్ ఎలా రాశారు?**

'మానవ తప్పిదం కారణంగా కొన్ని తప్పులు జరిగి ఉండవచ్చు. తొలిసారి గ్రూప్-1 ప్రిలిమ్స్ 5 లక్షల మంది రాశారు. రెండుసార్లు రద్దు తర్వాత 3 లక్షలే రాశారు. అభ్యర్థుల్లో నిరాసక్తత పెరిగిపోతోంది. నిరుద్యోగుల్లో తీవ్ర నైరాశ్యం ఏర్పడుతోంది. ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడింది. ఇప్పుడు వాయిదా వేయడం సాధ్యం కాదు. కొందరు ఆత్మహత్యాయత్నానికి కూడా పాల్పడుతున్నారు.

ఇవన్నీ కూడా పరిగణనలోకి తీసుకోవాలి. లక్షల మంది మనోభావాలనూ అర్థం చేసుకోవాలి. ఆరుగురి కోసం వేల మందిని అసహనానికి గురి చేయడం సరికాదు. 2011 మాదిరిగా ఆదేశాలిస్తే.. ఇక టీఎస్‌పీఎస్సీ ఈ గ్రూప్ పరీక్ష ఎప్పటికీ పూర్తి అవుతుందో తెలియదు. సింగిల్ జడ్జి ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేదు. అయినా అప్పీల్ వేయలేదు. ఏ ప్రశ్న ఏ సమాధానం సరైందో కోర్టు ఎలా తేలుస్తుంది? రీ నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తున్నప్పుడు ప్రిలిమ్స్ ఎలా రాశారు? పోస్టులను పెంచే, తగ్గించే అధికారం కమిషన్‌కు ఉంటుంది. రీ నోటిఫికేషన్‌తో వచ్చిన నష్టం ఏంటీ? రద్దు చేసి అదే రోజు మళ్లీ నోటిఫికేషన్ ఇచ్చారు కదా?' అని వ్యాఖ్యలు చేశారు.

'మెయిన్స్‌కు అర్హత సాధించిన 31,383లో 90 శాతం మంది హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారంటే ఎంతమంది మెయిన్స్ పరీక్షకు సిద్ధంగా ఉన్నారో అర్థం అవుతోంది. మరోవైపు ఈనెల 21 నుంచి పరీక్షల ఏర్పాట్లకు అన్ని ఏర్పాట్లను అధికారులు చేశారు. సింగిల్ జడ్జి ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వనప్పుడు ఎందుకు అప్పీల్ దాఖలు చేయలేదు.

పోస్టులను పెంచే, తగ్గించే అధికారం సర్వీస్ కమిషన్‌కు ఉంది. సింగిల్ జడ్జి అన్ని అంశాలను లోతుగా పరిశీలన తర్వాతే తీర్పు వెలువరించినందున ఆ తీర్పులో తాము జోక్యం చేసుకోబోము'.. అని హైకోర్టు డివిజన్ బెంచ్ శుక్రవారం తీర్పు వెలువరించింది.





జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు ప్రమాణ స్వీకారోత్సవంలో ప్రసంగిస్తున్న మంత్రి ప్రభాకర్, నీలి శ్రీనివాసులు చేత ప్రమాణం చేయిస్తున్న అధికారి

# విద్యలో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలి

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ ప్రమాణ స్వీకారత్సోవంలో పాల్గొన్న మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18(నమస్తే ఉదయం):** జిల్లా విద్యార్థులందరికీ పోటీ పరీక్షలలో అన్ని రకాల శిక్షణలు అందించి జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలో కృష్ణవేణి చౌక్ వద్ద నిర్వహించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ...రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అన్ని రంగాలలో ప్రాధాన్యం కల్పిస్తుందాని అన్నారు.

ఇందులో భాగంగా బీసీ అభ్యర్థి అయిన నీలి శ్రీనివాసులును జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమించడం జరిగిందని తెలిపారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గద్వాల జిల్లాలో రాబోవు కాలంలో విద్యార్థులకు అండగా ఉండి నిరుద్యోగులందరికీ పోటీ పరీక్షలలో అన్ని రకాలుగా శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలలో జిల్లాను మొదటి స్థానంలో నిలుపాలని మంత్రి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి జిల్లాలోని అన్ని ప్రాజెక్టులకు అభివృద్ధి పరిచి రైతుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, జూరాల, నెట్టెంపాడు, తుమ్మిళ్ల తదితర ప్రాజెక్టులను అభివృద్ధిపరిచి రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల వారి ఉన్నతి కోసం ప్రభుత్వం ఉన్నత పదవులలో అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతుందని, ఎన్నికలలో ఇచ్చిన అన్ని గ్యారెంటీలను అమలు పరచడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారని అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, రూ.10 లక్షల వరకు ఆరోగ్య భీమా అందించడం జరుగుతుందని, రాబోవు రోజులలో జిల్లాలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. కొత్త రేషన్ కార్డులు కూడా అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పటికే రైతన్నలకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని, రెండు లక్షల పైన రుణమున్న వారికి కూడా రుణమాఫీ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కళాశాలలకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలన్నీ చెల్లించడం జరుగుతుందని ఎవరైనా కళాశాలలు మూసి వేసే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మిగులు బడ్జెట్ తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం గత పాలకుల వల్ల అప్పుల రాష్ట్రంగా మారింది అన్నారు. సమస్యలన్నీ పరిష్కరించుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. బీసీ కులగణాలకు అందరు సహకరించాలని రాబోవు రోజులలో నిర్వహించబోయే ఎన్నికలలో బీసీలకు మంచి అవకాశాలు కల్పించనున్నట్లు అయన తెలిపారు. ఇక్కడికి వచ్చే ముందు జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని జిల్లాకు అన్ని రంగాలలో అభివృద్ధి పరచాలని ప్రార్థించుకున్నట్లు మంత్రి తెలిపారు. గ్రంథాలయ చైర్మన్ కు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు కృష్ణవేణి చౌక్ వద్ద ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత, మున్సిపల్ చైర్మన్ బి.ఎస్. కేశవ్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డెప్ప, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు విధినిర్వణలో జాగ్రత్తగా ఉండాలి: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## జర్నలిస్ట్ రాములు గౌడ్ మరణం బాధాకరం

**రాజేంద్రనగర్, అక్టోబరు18(నమస్తే ఉదయం):** జర్నలిస్టులు విధినిర్వాహణలో జాగ్రత్తగా ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ సూచించారు.సీనియర్ జర్నలిస్ట్ ప్రజా టైమ్స్ ఎడిటర్ పోగుల రాములు గౌడ్ (50) మృతి బాధాకరమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. గురువారం గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని నెక్నాంపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో టిప్పర్ ఢీ కొనడంతో పోగుల రాములు గౌడ్ మరణించిన సంఘటన తెలిసిందే.

ఆయన మృతదేహంను పోస్టుమార్టం అనంతరం శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ ఎర్రబోడలోని ఆయన గృహానికి తీసుకు వచ్చారు. రాములు గౌడ్ మృత దేహాన్ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ సందర్శించి సంతాపం తెలిపారు. రాములు గౌడ్ తన మ్యాగజైన్ ద్వారా ఎంతో విలువైన సమాచారాన్ని ప్రజలకు తెలియజేయడంలో ముందున్నారన్నారు.

మైలార్దేవపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి , మేరు సంఘం వ్యవస్థాపకులు పెండ్యాల చంద్రమోహన్, మాజీ కార్పొరేటర్ టి ప్రేమదాస్ గౌడ్, వివిధ పార్టీల నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి, మ్యాడం రామేశ్వరరావు, వనం శ్రీరాములు, వై శ్రీధర్, ఎన్. మల్లారెడ్డి, ఎం కొమరయ్య, వనం నరసింహ, పలుగు చెరువు మహేష్, గంగని అరుణ్, కొండమీది హరి నాథ్, ఎస్ జయానంద రెడ్డి తోపాటు సీనియర్ జర్నలిస్టులు మ్యాడం మధుసూదన్, సూర్యారావు, రాజేంద్రనగర్ నియోజక వర్గం చెందిన ఎ. భీమయ్య, మేకల దామోదర్ రెడ్డి, పి సూర్య నారాయణ, ఎం.బాలసుబ్రమణ్యం, యు.శ్రీకాంత్, కె. నర సింహ, వెంకటేష్, తిరుమలేష్, లక్ష్మణ్ , సత్యం గౌడ్, సుజీవన్ రెడ్డి, రవి, రామకృష్ణ, సతీష్, రాజు బుచ్చయ్య, బాను, వెంకట్రెడ్డి, రాజ్ కుమార్లు మృతదేహాన్ని సందర్శించి సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.



ప్రజా టైమ్స్ ఎడిటర్ పోగుల రాముగౌడ్ మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, కొలన్ సుభాష్ రెడ్డి, పలుగు చెరువు మహేష్ తదితరులు



రాములు గౌడ్ మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, వై. శ్రీధర్ తదితరులు

### మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి సంతాపం :

ప్రజా టైమ్స్ ఎడిటర్ పోగుల రాములు గౌడ్ మరణం బాధాకరమని మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. పండుగల సమయాలలో, పుట్టినరోజు వేడుకల సందర్భంగా రాములు గౌడ్ అందరి వివరాలను ఎంతో చక్కగా తన మ్యాగజైన్ లో ప్రచురించి ప్రజలకు తెలియజేసేవాడు అన్నారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయంను సందర్శించిన కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి ఎన్.చలువరాయ స్వామీ


**రాజేంద్రనగర్, అక్టోబరు18(నమస్తే ఉదయం):** హైదరాబాద్ నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి ఎన్. చలువరాయ స్వామి శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంను సందర్శించారు.

పరిపాలన భవనం వద్ద ఆయనకు రిజిస్ట్రార్ డాక్టర్ పి రఘురామిరెడ్డి స్వాగతం పలికారు. అనంతరం వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులతో చలువరాయ స్వామి ముఖాముఖి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం చేపడుతున్న బోధన, పరిశోధన, విస్తరణ కార్యక్రమాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్, కర్ణాటక వ్యవ సాయ శాఖ మంత్రికి వివరించారు. వివిధ విభాగాలలో వ్యవసాయ విశ్వవిద్యాలయం సాధించిన విజయాలను, అందిన పురస్కారాలను గురించి వ్యవసాయ శాఖ మంత్రి కి వివరించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం చేపడుతున్న కార్యక్రమాలను తెలుసుకోవటం పట్ల కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి చలువరాయ స్వామి ఆసక్తినీ వ్యక్తపరిచారు.

అనంతరం రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఏర్పాటుచేసిన డ్రోన్ అకాడమీ నీ వ్యవసాయ శాఖ మంత్రి సందర్శించారు. డ్రోన్ అకాడమీ ద్వారా చేపడుతున్న శిక్షణా కార్యక్రమాలు, అందిస్తున్న సేవలు గురించి ఆయన శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పరిపాలనా భవనంలోని అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ సెంటర్‌ను కూడా వ్యవసాయ శాఖ మంత్రి సందర్శించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి ఓఎస్‌డి ప్రొఫెసర్ పాటిల్‌తో పాటు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.



వ్యవసాయ విశ్వవిద్యాలయంను సందర్శించిన కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి



డిప్యూటీ కమిషనర్ రవికుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు

# పాఠశాలలో పారిశుద్ధ్యం చేపట్టండి

**రాజేంద్రనగర్, అక్టోబర్ 18(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పారిశుధ్యం చేపట్టాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిహెచ్ఎంసి సర్కిల్ కమిషనర్ రవికుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. పాఠశాలలో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన దోమల బెడదెలతో విద్యార్థులు అనారోగ్యాలకు గురవుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. అందుకు ఇప్పుడు కమిషనర్ రవికుమార్ సానికూలంగా స్పందించి పాఠశాలలో పారిశుద్ధ్యం నిర్వహిస్తామని పేర్కొన్నారు.




కలెక్టర్ శశాంక్‌కు ఆహ్వాన పత్రం అందజేస్తున్న ఫసియోద్దీన్

# హమీదుల్లా నగర్‌లో జరిగే ఉర్సు వేడుకలకు ప్రభుత్వం ఏర్పాటు చేయాలి: పషి యోద్దీన్

**శంషాబాద్, అక్టోబర్ 18(నమస్తే ఉదయం):** శంషాబాద్ మండలంలోని హమీదుల్లా నగర్ గ్రామంలో ఉన్న షరీఫ్ హజరత్ హమానుల్లా షా దర్గా వద్ద ప్రభుత్వం ఏర్పాట్లు చేయాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ పసియుద్దీన్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను కోరారు. అమిదుల్ల నగర్ గ్రామంలో శనివారం ఉర్సు నిర్వహించడం జరుగుతుందని ఈ ఉర్సు కార్యక్రమానికి ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎందుకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు పసియుద్దిన్ ముతవలి మొహమ్మద్ మహబూబ్ తెలిపారు.

# వధూవరులు అంజనీ రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డిలను ఆశీర్వదించిన సీనియర్ నాయకులు మూలమల్ల భీమిరెడ్డి

**కొత్తకోట, అక్టోబర్ 18(నమస్తే ఉదయం):** గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం తిమ్మాపురం గ్రామం మాజీ సర్పంచ్ స్వర్గీయ జనంపల్లి సత్యనారాయణ రెడ్డి మనవరాలు అంజనీ రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డిల వివాహం హైదరాబాద్ నార్సింగిలోని కెవిఎం ఆర్ ఫ్లెడ్ గార్డెన్ లో జరిగింది. లత రామచంద్ర రెడ్డి దంపతు కూతురు వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో కొత్తకోట మండల సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి, కాంట్రాక్టర్ చక్రి గిరి వర్ధన్ రెడ్డి లు పాల్గొని నూతన వధూవరులు అంజనీ రెడ్డి వినయ్ కుమార్ రెడ్డి లను ఆశీర్వదించారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన సీనియర్ నాయకులు మూలమల్ల భీంరెడ్డి

# కల్లు కాంపౌండ్ సినిమాను వీక్షించిన తారాగణం

## సినిమా వీక్షించిన హీరో డీఎస్ గణేష్, హీరోయిన్ అయేషా పటేల్, సినిమా డైరెక్టర్ ప్రవీణ్ జట్టి

**రాజేంద్రనగర్, అక్టోబర్ 18(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పరపల్లి ఏసియన్ థియేటర్‌లో శుక్రవారం విడుదలైన కల్లు కాంపౌండ్ సినిమాను తారాగణం వీక్షించారు. హీరో డీఎస్ గణేష్, హీరోయిన్ అయేషా పటేల్, సినిమా డైరెక్టర్ ప్రవీణ్ జట్టి, ప్రొడ్యూసర్లు బుర్ర మల్లేష్ గౌడ్ ,హారికా జెట్టి ,పిట్టల విజయలక్ష్మి తోపాటు సినిమాలో నటించిన నటీనటులు ప్రేక్షకులతో కలిసి థియేటర్‌లో వీక్షించారు. సినిమా చూసిన అనంతరం పేక్షకులతో హీరోతో పాటు తారాగణం కలిసి ఫోటోలకు ఫోజులిచ్చింది.



ప్రస్తుత తరుణంలో ఇలాంటి చిన్న బడ్జెట్ సినిమాలో ఎంతో అవసరం అని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు మంచి సినిమా తీసిన నటీనటులతో పాటు దర్శకనిర్మాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గ్రామ నాయకులు మూలమల్ల యుగంధర్ రెడ్డి

**కొత్తకోట, అక్టోబర్ 18(నమస్తే ఉదయం):** మండలంలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన బండారు బుచ్చన్న, వాసమ్మ దంపతుల కుమారుడు నరేష్ యాదవ్ నూతన దంపతుల వివాహం శుక్రవారం ఈ వివాహ వేడుకల్లో సీనియర్ నాయకులు మూలమల్ల యుగంధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బి రాములు, సింగల్ విండో డైరెక్టర్ ఎం శ్రీనివాసులు, మాజీ ఉప సర్పంచ్ జగతి (జగదీష్), నాయకులు ఎండి వహీద్, బి.సత్యా రెడ్డి, ఎస్.కె మహమూద్, బండారి నరసింహ యాదవ్ తదితరులు పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు.



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న నాయకులు





బాల బ్రహ్మేశ్వర స్వామికి అభిషేకం చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు, జోగులాంబ ఆలయం వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్

# శ్రీ జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి పొన్నం

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18(నమస్తే ఉదయం):** శ్రీ జోగులాంబ అమ్మవారి మహిమతో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలనకు శక్తి ప్రసాదించి, ప్రజల సమస్యలను పరిష్కరించి వారు సుఖసంతోషాలతో జీవించే విధంగా ప్రభుత్వానికి శక్తి, సామర్థం ఇవ్వాలని ప్రార్థించినట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం ఉదయం కుటుంబ సమేతంగా అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన మంత్రికి దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం సందర్శించి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర అభిషేకం కూడా నిర్వహించారు. అనంతరం శ్రీ జోగులాంబ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు అమ్మవారి ప్రసాదం శేష వస్త్రం బహుకరించి ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడానికి అనుకూల పరిస్థితులు కల్పించి, సమస్యలను పరిష్కరించి, ప్రజలు సంతోషంగా ఉండేలా ప్రభుత్వానికి శక్తిని ఇవ్వాలని అమ్మవారిని ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు. దేవాలయం చరిత్రను కాపాడడంలో ఆర్కియాలజీ యొక్క పాత్రను గుర్తు చేస్తూ, గతంలో పార్లమెంటు సభ్యుడిగా ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ పైన కొంత అనుభవం ఉన్నందున, దేవాలయ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ సహాయంతో ఒక ప్రణాళికను సిద్ధం చేసి, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామన్నారు.

ఈ ఆలయానికి ఉన్న భక్తి, శక్తి, మహిమకు ప్రాముఖ్యత ఇవ్వడం ద్వారా ప్రజలకు మరింత సౌకర్యంగా ఉండే విధంగా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజలకు సౌకర్యంగా ఉండేందుకు, అందరి సహకారంతో ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి, జోగులాంబ అమ్మవారి సన్నిధిలో ఒక సత్రాన్ని నిర్మించేందుకు స్థలం సేకరించామని, త్వరలో శంఖు స్థాపన చేసి నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని అన్నారు.

ప్రతి రోజు సాయంత్రం అమ్మవారి హారతి అనంతరం భక్తులు సులభంగా తిరిగి వెళ్లేందుకు, అలంపూర్ చౌరస్తా వరకు ఆర్టీసీ బస్సులు ప్రతిరోజూ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు.

తదనంతరం పాపనాశనం దేవాలయం దర్శించి,ప్రార్థనలు చేశారు. అంతకు ముందు హరిత హోటల్‌లో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్, జిల్లా ఎస్పీ తోట శ్రీనివాస రావు పుష్పగుచ్ఛం అందజేసి, మంత్రి గారికి స్వాగతం పలికారు.

అనంతరం మంత్రి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, జిల్లా ఎస్పీ తోట శ్రీనివాస రావు, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, ఆర్డిఓ రామచందర్, బీసీ సంక్షేమ అధికారి రమేష్ బాబు, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రాజేంద్రనగర్, అక్టోబర్ 19(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని ఉప్పరపల్లి విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం వివిధ మరల నిమిత్తం సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం దుర్గాప్రసాద్ తెలిపారు. ఉదయం 12:30 నుండి 1:00 వరకు ఫోర్ట్ వ్యూవ్ కాలనీ, గోల్డెన్ హైట్స్ కాలనీ, సత్యం విహార్, జన చైతన్య ఫేస్ -1,2,3,4 ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సిబ్బందికి సహకరించాలని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ కోరారు.

## గగన్ పహాడ్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో...

గగన్ పహాడ్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో వివిధ మరమత్‌ల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. మెట్రో మాల్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుండి 11:30 వరకు గోశాల, గగన్ పహాడ్ గ్రామము, పారిశ్రామిక వాడ, శాతం రాయి, పాశంబండ, శాతం రాయి విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు శాతం రాయి, పాశంబండ, శాతం రాయి విద్యుత్తు ఫీడర్ పరిధిలో ఉదయం 11:30 గంటల నుండి 1 గంట వరకు పారిశ్రామికవాడ, మీనాక్షి విద్యుత్ ఫిల్టర్ పరిధిలో ఉదయం 11:30 నుండి 1 గంట వరకు శాతం రాయి, మీనాక్షి ప్రధాన రహదారి, పారిశ్రామిక వాడ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు.



## శంషాబాద్‌లో...

శంషాబాద్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం ఉదయం 10 గంటలనుండి 1:00 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ భాషా తెలిపారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలోని మధుర నగర్, శంషాబాద్, రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ ప్రాంతం, రాళ్లగూడ, ఓం జై భవాని, సీఎస్ కె ఎంక్లేవ్, సామ ఎంక్లేవ్, ఆర్ బి నగర్, ఎమ్మార్వో ఆఫీస్, బృందావన్ కాలనీ, మిషన్ కాంపౌండ్, ఎయిర్పోర్ట్ కాలనీ, ఫోర్ట్ గ్రాండ్, కోత్వాల్ గూడ, కవ్వగూడ, ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించగలరని ఆయన కోరారు.

## హిమాయత్ సాగర్‌లో...

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని ఈ అండ్ టి కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు సన్ సిటీ ప్రధాన రహదారి, బి అండ్ టి కాలనీ కొంత భాగం, ఏ బి సి డి, స్పెషల్ బ్లాక్, కీర్తి రిచ్మండ్ విల్లాస్, మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు హైదర్ షాకోట్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన వెంకటేశ్వర కాలనీ, డైమండ్ వ్యాలీలిప్రశాంత్ నగర్, తిరుమల గార్డెన్, రాధా థియేటర్స్ ఫేస్ -2, పావని హార్మోని విల్లాస్, బచ్పన్ స్కూల్, పద్మశ్రీ హిల్స్ ప్రధాన రహదారి, భాగ్యనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ప్రాంతాలైన పద్మశ్రీ హిల్స్, భాగ్యనగర్ కాలనీ, రాధానగర్, కేకే -3, రాధా నగర్ ఫేస్-1, హీరా కాలనీ, ఇంద్రారెడ్డి కాలనీ, గంధం గూడ కేకే నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన సాయి బాలాజీ నగర్, ఫీల్ గుడ్ హోమ్, కేకే-2, కేకే-4, విగ్నేశ్వర కాలనీ, బృందావన్ కాలనీ, గ్రీన్ ఫామ్ కాలనీ, కార్వెల్ హోమ్స్, గంధంగూడ, శ్రీనివాస కాలనీ, తిరుమల హిల్స్, ప్రాంతాలలో చెట్ల కొమ్మలను తొలగించడానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు.

విద్యుత్ వినియోగ దారులు ఈ అంతరాయానికి సహకరించగలరని ఆయన కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**గండిపేట, అక్టోబర్ 18(నమస్తే ఉదయం)** మణికొండ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో శనివారం వివిధ మరల నిమిత్తం మధ్యాహ్నం 1:30 నుండి 2 గంటల వరకు భాగ్యలక్ష్మి కాలనీ, హుడా కాలనీ, ఫ్రెండ్స్ కాలనీ, తులిప్ గార్డెన్, పసిఫిక విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని మై స్కేప్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు నెమలి నగర్, ఓ ఆర్ ఆర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఇబ్రహీం బాగ్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ కె సంతోష్ కుమార్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

# నియోజకవర్గ రోడ్లకు నిధులు కేటాయించండి : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్,అక్టోబరు18(నమస్తే ఉదయం) :** తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని శుక్రవారం రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయించవలసిందిగా మంత్రిని కోరారు.

శంషాబాద్ నుండి షాబాద్ వరకు గల రోడ్డుపై ట్రాఫిక్ సమస్యలు చాలా తలెత్తుతున్నాయని, రాజేంద్రనగర్, చేవెళ్ల రెండు నియోజకవర్గాలను కలిపే ఈ రోడ్డులో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ రెండు లైన్ రోడ్డును ఫోర్‌లైనుగా మార్చు దానికి రూ.50 కోట్ల నిధులు కేటాయించవల సిందిగా కోరినట్టు తెలిపారు. గండిపేట్ నుండి శంకర్‌పల్లి రోడ్డు నాలుగు వరుసలది ఆరు వరుసలుగా చేయుటకు రూ. 20 కోట్ల రూపాయల నిధులు కేటాయించవలసినదిగా కోరినట్లు తెలిపారు.

అలాగే శంషాబాద్ బస్టాప్ నుండి రాళ్ళ గూడ, ఒయాసీస్ స్కూల్ వరకు జరుగుచున్న రోడ్డు పనులు ఆర్ అండ్ బి , హెచ్ఆర్డీసీఎల్ రెండు సంస్థలకు మంజూరైనందువలన ఆ పనులను హెచ్ఆర్డీసీఎల్ సమస్త ద్వారా చేపట్టుటకు ఆదేశాలు ఇవ్వాల్సిందిగా కోరినట్లు తెలిపారు.

తన ప్రతిపాదనలకు మంత్రి సానుకూలంగా స్పందించి అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.



రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి మొక్కను బహుకరిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



# సహకార నిర్వాణ సంస్థలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం

**రాజేంద్రనగర్, అక్టోబర్ 18(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ లోని సహకార నిర్వాణ సంస్థ (ఐ సి ఎం) ఆవరణలో స్వచ్ఛత పరిరక్షణ సేవ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం పర్యవేక్షణలో పని చేస్తున్న సహకార నిర్వహణ సంస్థ (ఐ.సి.ఎం) ఆవరణలో స్వచ్ఛత పరిరక్షణ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గణేశన్, డాక్టర్ శ్రీనివాస్, శ్రీ సురేష్, సీనియర్ ఫాకల్టీస్, సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు అనుగుణంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ స్వచ్ఛత పరిరక్షణ సేవ లో నిరంతరం పాల్గొంటామని సిబ్బంది చేత డాక్టర్ శ్రీనివాస్ ప్రతిజ్ఞ చేయించారు.

# సుష్మ మహేందర్ రెడ్డికీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కమిషనర్ సుమన్ రావు

**శంషాబాద్,అక్టోబర్ 18( నమస్తే ఉదయం):** శంషాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కొలను సుష్మ మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం మున్సిపల్ చైర్మన్ సుష్మ జన్మదిన సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు తో పాటు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. శంషాబాద్ పురపాలక సంఘం నూతన కార్యాలయంలో శుక్రవారం సుష్మా మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను కార్యాలయ అధికారులు సిబ్బందితో కలిసి జరుపుకున్నారు. సుష్మ మహేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మునిసిపల్ కమిషనర్ సుమన్ రావు ఆధ్వర్యంలో ఆమెకు పుష్పగుచాన్ని అందజేసి కేకు కట్ చేయించారు. కార్యాలయ సిబ్బంది షఫీ. బాబురావు ముదిరాజ్. ఏ ఈ అనిల్. దుర్గ. సాయినాథ్. నరేందర్ యాదవ్. తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు .



మున్సిపల్ చైర్మన్ సుష్మాకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కమిషనర్ సుమన్ రావు

# మత్స్యకారులకు ఉపాధి కల్పించటానికి ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే జిఎంఆర్

## శంకర్ సముద్రం చెరువులో ఎమ్మెల్యే చేప పిల్లల విడుదల

**కొత్తకోట, అక్టోబర్ 18(నమస్తే ఉదయం):** మత్స్యకారులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగుతుందని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో మదనాపురం మండలం సరళసాగర్ ప్రాజెక్టు , కొత్తకోట మండలం కానయపల్లి గ్రామంలోని శంకర్ సముద్రం చెరువులో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి 6లక్షల చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ...ప్రభుత్వం చేప పిల్లలను ఉచితంగా ఇవ్వడంతో మత్స్యకారులకు ఉపాధి లభిస్తుందని ఆయన తెలిపారు. వనపర్తి జిల్లాలోని మదనాపురం, కొత్తకోట మండలంలోని చెరువులలో ఈ సీజన్‌లో దాదాపు 15, లక్షల చేప పిల్లలను వదలడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, సి డి సి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మత్స్యశాఖ సంఘ అధ్యక్షుడు రంగస్వామి, సురేందర్ నాథ్ రెడ్డి, పీజే బాబు, బోయెజ్, కృష్ణారెడ్డి, మేస్త్రి శ్రీనివాసులు, రావుల కర్ణాకర్ రెడ్డి, బీచుపల్లి యాదవ్, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి,గోకరయ్య, సంద వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



చెరువులో చేప పిల్లలు వదులుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

# పారిశుద్ధ్య పనులు పర్యవేక్షించిన జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి

**రాజేంద్రనగర్, అక్టోబర్ 18(నమస్తే ఉదయం):** జిహెచ్ఎంసి నూతన కమిషనర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఇలంబర్తి శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో పర్యటించారు. సర్కిల్ పరిధిలోని ఆరంగర్ చౌరస్తాలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కే రవికుమార్ జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తికి పుష్పగుచ్ఛం అందజేసే స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిహెచ్ ఎంసి కమిషనర్ ఇలంబర్తి సర్కిల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి, పారిశుద్ధ్య పనులను అడిగి తెలుసుకున్నారు. సర్కిల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సమస్యలను డిప్యూటీ కమిషనర్ రవికుమార్ వివరించారు.



జిహెచ్ఎంసి నూతన కమిషనర్ ఇలంబర్తికి పుష్పగుజ్జం అందజేస్తున్న సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్

**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733